# శర్మ కాలక్షేపం కబుర్లు



# జీవిత సమరం తొలి రోజులు

1. **ప్రయాణం-తుఫాను.**

2. **తుఫాస్ మరుసటి రోజు.**

3. తుఫాను-నా ఇల్లాలి అనుభవం

4. **సిగరెట్టు పురాణం.**

**5.** సిగరెట్టు పురాణం-నేను సిగరెట్లు మానేశాను.

6. **అమ్మా! మాదా కవళం తల్లీ!**

7. **దీపావళి యుద్ధం**

8. **జీవిత సమరం తొలి రోజులు-1**

**9.జీవిత సమరం తొలిరోజులు-2**

**10.జీవిత సమరం తొలిరోజులు-ఉద్యోగ ప్రయత్నాలు**

11.జీవిత సమరం తొలిరోజులు-బ్రాకెట్

12.జీవిత సమరం తొలిరోజులు-బ్రాకెట్-డబల్ జీరో

13.జీవిత సమరం తొలిరోజులు-వ్యాపారం

14.జీవిత సమరం తొలిరోజులు-వ్యవసాయం

15.జీవిత సమరం తొలిరోజులు-షావుకారు గుమాస్తా

16.జీవిత సమరంతొలిరోజులు-ట్రైనింగ్

17.జీవితసమరం తొలిరోజులు-కాకినాడ ఉద్యోగం

18జీవితసమరం తొలిరోజులు-ఎందెందు వెదకి చూచిన అందందే గలడు

19.జీవితసమరం తొలిరోజులు-ఎందరో .......వందనములు

20. ఉత్సాహం

21. త్రికరణ శుద్ధి లోపం అనే ఆత్మ వంచన

22. మూఢ నమ్మకం.

23. ఎందుకువద్దన్నారు చెప్మా!

24. నీలం-ఆక్రోశం

25 గాడిద గుడ్డు....

26. పెళ్ళి వివరణ.

27. అమ్మో బ్లాగులు!

28. ఆత్మ విశ్వాసం.

29. అయ్యో పాపం.

30. పాత కాలపు వస్తువులు

31. ఎందుకలా?

32. శాంతి.

33. జగడం.

34. .......చల్లగా చెప్పాలి.

35. స్వర్గానికి ప్రేమ యానం.

36. సన్మానం, శ్రీపాద వారి "అనుభవాలూ-జ్ఞాపకాలూను" నుంచి

37. న్యాయదేవత కళ్ళకి గంతలెందుకు కడతారు?

38. మనవాళ్ళుట్టి వెధవాయలోయ్!

39. అథార్ కధ.( మనవాళ్ళుత్త వెధవాయలోయ్ కి కొన సాగింపు)

**40. ఎవరెలా పోతే నాకేం.**

**41. గౌరవం” (శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారి వర్ధంతి. 25.02.1961)**

**42 మహానుభావులు**

**43. ఆడాళ్ళొస్తున్నారు! జాగ్రత!!**

**44. అందానికి, ఆరోగ్యానికి రక్షా కలబందా!**

**45. ఆ ఒక్కటీ తెలిస్తే ఎంత బావుణ్ణు!**

**46. నాటి సౌందర్య సాధనాలు.**

**47. అర్ధం(భావం)**

48. **అర్ధం ( సంపద)**

49. **అర్ధం**

**50. పాత కాలపు ఉపకరణాలు.**

51. **తాంబోలం ఇచ్చేశాను.....**

Posted on **నవంబర్ 27, 2012**

12

**1.ప్రయాణం-తుఫాను.**

మొన్న వచ్చిన నీలం తుఫాను నష్టం చదువుతూ ఉంటే గోదావరి జిల్లాలను వణికించిన తుఫానుల్లో ఒకటైన నవంబర్, ఆరు, 1996 తుఫాను గుర్తొచ్చింది. నా ప్రయాణాలకి తుఫానలకి సంబంధం ఉందేమోననిపించింది. నేనెరిగిన మొదటి తుఫానుకు, ఆఫీసులో ఉన్నా, రెండవ తుఫానుకి దివి సీమ ఉప్పెనకి నిజామాబాద్ లో ఉన్నా, మూడవది ఇది ప్రయాణంలో చిక్కుపడ్డా. ఇంకా కొన్ని తుఫాన్లొచ్చాయి కాని ఈ తుఫాన్లు కలిగించినంత బాధ మిగిలినవి కలిగించలేదేమో అనిపిస్తుంది. నాల్గవది మొన్న నీలం, దానికి హైదరాబాదులో చిక్కుపడ్డా.

ఇప్పుడు చెబుతున్న తుఫాను నాటికి పాలకొల్లు లో ఉద్యోగం చేస్తున్నా, జె.యి గా. నేను ఆ ఊళ్ళో జాయినయిన దగ్గర నుంచి, శలవు పెట్టుకుని ప్రస్తుతం ఉన్న ఊళ్ళో ఇంటికి మరమ్మత్తులు, మార్పులు చేసి, రెండు వాటాలుగా అద్దెకివ్వాలని ప్రయత్నం, ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వచ్చింది, నాలుగేళ్ళుగా. ఈ తుఫాను రోజుకు ముందు పదిహేనురోజులుగా శలవు పెట్టుకుని ఇంటి పనులు చేయించుకుంటున్నాము. బయటి విషయాలు తెలుసుకునే సమయం ఉండటం లేదు, పని వత్తిడి మూలంగా. అబ్బాయి కూడా తెచ్చిన చిన్న రేడియొ ఉంది, దాని మీదంత శ్రద్ధ చూపలేదు. 5 వ తారీఖు సాయంత్రానికి పనైపోవచ్చింది, బయటి

Posted on **నవంబర్ 29, 2012**

13

3.తుఫాను-నా ఇల్లాలి అనుభవం

పాలకొల్లు వెళ్ళిన తరవాత అనపర్తిలో ఇంటి దగ్గర ఫోన్ రయిట్ చేయించుకుని తుఫాన్ వెళ్ళిన రెండవరోజు అనపర్తిలో ఉండిపోయిన ఇల్లాలితో మాట్లాడితే, మీరెళ్ళిన కాసేపటికి గాలి, వాన మొదలయింది,తలుపులేసుకుని పడుకున్నాం,కులాసాగా ఉన్నాం. బస్సులు రయిళ్ళు తిరగటం లేదట.వార్తలు తెలియటం లేదు, వీలయిన వెంటనే వచ్చేస్తామని చెప్పింది. మరి రెండు రోజులు పోయిన తరవాత పాలకొల్లు చేరింది, నా ఇల్లాలు,అబ్బాయితో. అప్పటికి నాకు జ్వరం తగ్గింది,పాడయినవి బాగు చేసుకునే పనిలో పడిపోయాను. ఇంటికి వచ్చిన తరవాత ఆమె అనపర్తిలో జరిగిన సంగతులు ఇలా చెప్పింది.

మీరెళ్ళిన కాసేపటికి గాలి, వాన మొదలయ్యాయి. కరంటు పోయింది. చిన్న కిరసనాయిల్ దీపం తీసిపెట్టి, కిరసనాయిలు పోసి ఉంచా అక్కడికి వెళ్ళిన రోజే,ఎందుకేనా మంచిదని. గుడ్డి దీపం వెలుగులో భోజనం చేశాము. ఆ తరవాత కిరోసిన్ దొరకలేదు, వేరు శనగనూనె ప్రమిదలో పోసి వత్తి వేసి దీపం వెలిగించుకున్నాం. చీకటి పడకుండా భోజనం చేసేవాళ్ళం,ఆ తరవాత అక్కడున్నన్ని రోజులూ.. నిమిష నిమిషానికి గాలి పెరుగుతోంది, చిన్న ఖాళీలోంచి

**దీపావళి శుభకామనలు.**

**7.దీపావళి యుద్ధం**

కావలసిన వారు మెయిలిస్తూ దీపావళి హడావుడిలో ఉన్నా అన్నారు, నేటి రోజుల్లో దీపావళికి హడవుడి ఏమా? అని ఆలోచిస్తూ జ్ఞాపకాల్లోకి జారిపోతే ఏబదిఏళ్ళనాటి పల్లెలో దీపావళి యుద్ధం గుర్తుకొచ్చింది. అదేమిటంటే

ఆ రోజులలో దీపావళి అంటే మాకు రెండు నెలల ముందు మొదలయ్యే పండగ. ఇప్పటిలాగా అ వేళ ఉదయం కొనితెచ్చుకుని, రాత్రి కాల్చేసి పడుకోడం కాదు. ఊళ్ళో పెద్దవాళ్ళయిన యువకులు రెండు నెలల ముందు బొగ్గు కోసం జిల్లేడు మొక్కలు కొట్టించటం తో ప్రారంభమయ్యేది, దీపావళి . ఆ తరవాత మందు గుండు సామగ్రి తయారు చేయటానికి కావలసిన సూరేకారం, గంధకం, బీడు, ఆముదం, పటాసు కొని తెచ్చుకోడం. ఈ చివర చెప్పిన పటాసు ఇప్పుడు దొరకడం కష్టమే. పటాసు జాగ్రత్తగ నూరించేవారు, లేకపోతే పేలి అంటుకునేది. సూరేకారం వంట చేసేవారు, అంటే నీళ్ళు ఎసరుపెట్టి అందులో పోసి ఉడికించి, నీరు ఇగిరిపోయిన తర్వాత ఆరబోసి ఎండబెట్టేవారు. గంధకం కడ్డీలలా దొరికేది, తరవాత బూందీ పూసలలా వచ్చేది. కడ్డీలలా ఉన్నపుడు కష్టం ఎక్కువుండేది. చివరిగా బొగ్గు కోసం కొట్టించిన జిల్లేడు కంప ఎండిన తరవాత కాల్చి బొగ్గు చేసి నూరుకోవాల్సివచ్చేది. వీటన్నిటిని, చాలా మెత్తగా ఉండటం కోసం వస్త్రకాళితం చేయాల్సి వచ్చేది. ఆ తరవాత తయారు చేయవలసిన వాటిని నిర్ణయించుకోవడం. జువ్వ, చిచ్చుబుడ్లు, తాటాకు టపాకాయలు,మతాబులు,సిసింద్రీలు, ఇలా, ఇవి కాక కొన్ని కొనేవి ఉండేవి, అవి విమానాల లాటివి. మతాబా గుల్లలు, తాటాకులు తయారు చేయడం,టపాకాయలకోసం, పేకతో జువ్వ గుల్లలు, వెదురుబద్దలు తయారు చేయడం, జువ్వ తూకం చూడటం, ఒక ఎత్తు, ఇవన్నీ వీటిని కూరడం ఒకెత్తు. నమూనా చూడటం, బాగోకపోతే పాళ్ళు కొద్దిగా మార్చటం, ఇదంతా

Posted on **జనవరి 9, 2017**

12.జీవిత సమరం తొలిరోజులు-బ్రాకెట్-డబల్ జీరో

ఒక్కొకరు ఒక్కోలా థీరీ చెప్పేవారన్నా కదూ!
ఒక్కో వూరు థీరిస్టుకి మంచిపేరుండేది. ఒక్కొకప్పుడు ఈ థీరిస్టులని బ్రాకెట్ కంపెనీ తీసుకొచ్చేది, అలా వచ్చిన థీరిస్టులు వారం దాకా ఉండేవారట, ఒక్కో థీరిస్టు వచ్చిన వారంలో బ్రాకెట్ కొట్టించి మరీ వెళతాడనేవారు. వీరికి రాజభోగాలే జరిగేవి, అవే మందు,విందు,పొందు. మా వూరికి పక్కనే మురమండ కనక చెప్పేదే లేదు. ప్రపంచంలో అందరు కొట్టి చంపేస్తారంటారు, మా గో.జి లవాళ్ళు మాత్రం పెట్టి చంపేస్తారన్నది నిజం చేసేవారనమాట.

మనుషుల్ని ఆశ ఎలా ఏడిపిస్తుందో ఆ చిన్న వయసులోనే నాకనుభవం అయింది, మనుషుల్ని, వారి అలవాట్లు భావాలని చాలా దగ్గరగా చూశా. ఒక కలవారి కోడలు, బ్రాకెట్ కంపెనీలో చేరిన మూడో రోజు కంపెనీ కెళుతూంటే పిలిచింది, ఇంట్లోంచి. గుమ్మం దగ్గర నిలబడ్డా, లోపలికి రమ్మని చెయ్యి ఊపింది, తప్పక లోపలికెళ్ళా రాత్రివేళ తొమ్మిది సమయం, ”బ్రాకెట్ కంపెనీలో చేరావటకదూ! కంపెనీ కెళ్ళేప్పుడు కనపడి వెళ్ళూ! రోజూనూ” అంది. నాకు బుర్ర తిరిగి మతిపోయింది. ఈవిడేంటి కలవారి కోడలు బ్రాకెట్ ఆడుతుందా? ఆశ్చర్యపోయా! మాటాడక వచ్చేసి మర్నాడు కనపడ్డా! కాయవలసిన అంకెలు చీటి చేతులో పెట్టింది,డబ్బులతో. అది మొదలు రోజూ ఆడేది, ఎప్పుడూ సొమ్ము రాగా

చూడలా మరొకరు, పురోహితం వృత్తి, రోజూ నా దగ్గరకొచ్చి తక్కువగా రెండు రూపాయలు బ్రాకెట్ రాసి చీటి నా చేతిలో ఇంటి దగ్గరిచ్చేసిపోయేవాడు, ఈయనకి అప్పుడప్పుడు చిన్న చిన్న మొత్తాలొచ్చేవి, మొత్తానికి లెక్కేస్తే పోయిందే ఎక్కువా. అందరూ, అన్ని అంకెలూ కలిపి రూపాయ తక్కువ కాసేవారు కాదు,అణా,బేడ, పావలాగా. ఆ రోజుల్లో రోజు కూలి

6

**20.ఉత్సాహం**

ఉత్సాహం అంటున్నాం కదా అసలు దీని అర్థం ఏంటని నిఘంటువు తిరగేస్తే పిల్లిని బిడాలం అన్నట్లున్నాయి, ఇచ్చిన అర్థాలు, అవి, ప్రయత్నం,సంతోషం, కోరిక ఇలా ఉన్నాయి. దానికేంగాని ఉత్సాహానికి ఒక మంచి శ్లోకం చెప్పుకుందాం,

అనిర్వేదో హి సతతం సర్వార్థేషు ప్రవర్తకః
కరోతి సఫలం జంతోః కర్మ యత్ తత్ కరోతి సః..రామా…సుందర కాం…సర్గ..12…శ్లో..11

ఎల్లవేళలను అన్ని సందర్భములలో ఉత్సాహము కలిగియుండుటయే శ్రేయస్కరము. అదియే మానవుల కార్యములను సఫలమొనర్చును.

అదండి సంగతి, హనుమ సీత కోసం వెతుకుతున్నారు, లంకలో, రావణుని భవనంలో, అప్పుడు సీత కనపడక నిర్వేదానికి గురికాబోతూ తనకు తాను చెప్పుకున్నది, ఈ శ్లోకం. అంటే ఏమనమాట, ఉత్సాహం పైనుంచి వచ్చే దానికంటే మనంత మనం తెచ్చుకుంటే, పై నుంచి తోడయితే, ఎంతటి పని అయినా సాధించగలుగుతారు. దానికే శంకరులేమన్నారంటే "మూకం కరోతి వాచాలం, పంగుం లంఘయతే గిరిం" ఉత్సాహం ఉండి ప్రయత్నంచేస్తే భగంతుడుతోడయి మూగవాడు మాట్లాడుతాడు, కుంటివాడు పర్వతాలు అవలీలగా దాటుతాడన్నారు. ఎనభై ఏళ్ళ వయసులో, మనసున ఇరవై ఏళ్ళ వయసు ఉత్సాహం ఉండాలి, దీనిని నేటివారు పాసిటివ్ తింకింగ్ అంటున్నారు. అలాగే ఇరవై ఏళ్ళ వయసున తొందరపాటు కాక ఆలోచనతో కలసిన ఉత్సహం కావాలి. చెప్పడం తేలిక ఆచరణే కష్టం. దీనికి లింగం, వయసుతో సంబంధం లేదు. ఇదీ ఒక మానసిక స్థితి. శంకరులు ఇంకా ఏమన్నారంటే

21

**22.మూఢ నమ్మకం.**

నవంబర్ 20 ఉదయమే పూజ, టిఫిన్ తరవాత కంప్యూటర్ దగ్గర కూచున్నా, దగ్గరే ఉన్న ఫోన్ మోగింది, ఎత్తిమాట్లాడితే, “తాతా! ఎలావున్నావ”ంది మనవరాలు, “బాగున్నా! మీరంతా ఎలావున్నారం”టే, ఒక నిమిషం మాటాడలేదు, నోరు పెగల్చుకుని “తాతగారు ఉదయం కాలం చేసేర”ంది. ఉరుములేని పిడుగులాటి వార్త. ఒక్క సారిగా మెదడు మొద్దుబారి పని చెయ్యడం మానేసింది. “ఏమన్నావ”న్నా, మళ్ళీ చెప్పింది “ఉదయమే బాగోలేదంటే హాస్పిటల్ కి తీసుకెళ్ళేరు మళ్ళీ, ఉదయం ఆరుకి తాతగారు….”అని భోరుమంది. ఏమనాలో ఎలా ఓదార్చాలో కూడా తెలియని స్థితిలో ఉన్నా,నేను. కొద్దిగా సద్దుకుని “భాధ పడకూడదు, ఇది సహజం, సృష్టి క్రమం” అని చెప్పేను. నామనసు మనసులో లేదు, ఇల్లాలి దగ్గరకెళ్ళి సంగతి చెప్పాను. ఆవిడ ఒక్క సారి నిర్ఘాంతపోయింది. ఇంతకీ వారెవరో చెప్పలేదు కదూ! వారు మా పెద్దమ్మాయి ( చెవిటి,మూగ అమ్మాయి )మామగారు, 91 సంవత్సరాల నిండు జీవితం గడిపి,70 సంవత్సరాల వైవాహిక జీవితం గడిపి, జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న ధీశాలి. నెమ్మదిగా ఆ భావోద్రేకం నుంచి బయటపడి, వెళ్ళడానికి తగు ఏర్పాట్లకోసం చూసి, టిక్కట్లు రిజర్వు చేయించుకోడానికి ప్రయత్నం చేస్తే, ఎక్కడా ఏ రయిలుకూ దొరక్కపోతే, పగలు వెళ్ళే జన్మభూమికి రిజర్వు చేయబోతే, అవి బేంకు దగ్గర పని చెయ్యక రెండు సార్లు డబ్బులు తీసుకోడం జరిగింది కాని, రిజర్వ్ కాలేదు. నిజానికి ఆయన వియ్యంకుడే కాని, బాంధవ్యం తోటి స్నేహం కలసి అది మరింత గట్టిపడిపోయింది. మా మొదటి కలయిక, ఒక వేసవిరోజు మిట్ట మధ్యాహ్నం, ఆక్షణం మొదలు మేము ఇద్దరం బంధువులమో, స్నేహితులమో, మాకే తెలియలేదు. ఆయన ఒక గురువు,స్నేహితుడు, బంధువు,మార్గదర్శి, మా పరిచయమైన మొదలు ఏరోజూ మేము భేదాభిప్రాయం వెలిబుచ్చుకునే సావకాశమే

Posted on **జనవరి 28, 2013**

16



**33.జగడం.**

“జగడమెందుకొస్తుంది జంగమయ్యా అంటే బిచ్చం తేవే బొచ్చుముండా” అన్నాడట. ఇది రాయలసీమ నానుడి, ఎక్కువగా తిరుపతి ప్రాంతం వారు మాటాడే మాటల్లో దొర్లుతుంది.ఇక్కడ తెనుగునాట పాతకాలపు ప్రజల ఆచార వ్యవహారాలు చెప్పాలి. భర్తలేని స్త్రీని విధవ అని ముండ అని కూడా అంటారు, తెనుగులో. పూర్వకాలం భర్త లేని స్త్రీ జుట్టు ఉంచుకునేది కాదు,బొట్టూ పెట్టుకునేది కాదు, పువ్వులు ముడిచేవారు కాదు.. కొంత మంది కాలంతో మారి జుట్టు ఉంచుకోవడం ప్రారంభించారు. అదిగో అలాగ ఆక్షేపించాడనమాట, జుట్టు ఉంచుకున్న విధవరాలిని , సంప్రదాయం తప్పి జుట్టు ఉంచుకున్నందుకు. దాంతో



స్వర్గీయ ఆకుల సుబ్బారావు గారు.

శ్రీ తాడాలగంగరాజు  గారి చిత్రంకోసం ప్రయత్నించాను కాని దొరకలేదు.

కడియం నర్సరీలు అన్నవి దగ్గరగా 200 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నాయి. మూడు ఊళ్ళు ప్రసిద్ధి. కడియం, కడియపులంక, అల్లుళ్ళ ఊరు కడియం సావరం. దగ్గరగా 500 చిలుకు నర్సరీలున్నాయి. ఇక్కడే ఎందుకున్నాయి అన్నదానికి చరిత్రలోకెళితే శ్రీ రావు చిన్నారాయణిం దొరగారు, ఈ నర్సరీలకి ఆద్యుడు. ఆ తరవాత శ్రీ ఆకుల సుబ్బారావు, శ్రీ తాడాల గంగరాజు మొదలైన వారు ఈ వ్యవసాయ ప్రక్రియను కొనసాగించారు.వీరిద్దరూ ఆరపై డెబ్బై సంవత్సరాలకితం ఊరూరా మామిడి అంట్లు కావడిలో వేసి తిరిగి అమ్మేవారట. ఇద్దరూ నిరాడంబరులే, ఒక కొల్లాయి కట్టేవారు, మరొకటి పైన కప్పుకునేవారు, ఇద్దరూ గాంధీ ప్రభావితులే.వీరికి మంచి మిత్రుడు మా మామ గారు. అందరూ నిర్భాగ్యులే. రెక్కల కష్టాన్ని నమ్ముకున్నవారే. అంటు కట్టడం లేదా గ్రాఫ్టింగ్ లో ఇక్కడి వారు నిష్ణాతులయి మంచి మంచి మామిడంట్లు, అందానికి క్రోటన్ మొక్కలతో నర్సరీలు ప్రారంభమయి, నేడు  బోన్ సాయి



41.“గౌరవం”           (శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారి వర్ధంతి. 25.02.1961)

నేడు శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి గారి వర్ధంతి. వీరు తెనుగునాట వచన కవిత్వంలో పేరుగాంచినవారు. వీరిగురించి పరిచయం చేయడమంటే సూర్యునికి దీపం చూపడం లాటిది, అందునా నాలాటివాడు. ఒక కవికి శిలావిగ్రహం వేయడం, ముఖ్యంగా తెనుగునాట ఒక విచిత్రమే.  ఉజ్జయినిలో కాళిదాసు విగ్రహం ఉంది, మరెక్కడయినా కవులకు శిలావిగ్రహాలున్నాయేమో తెలియదు.. వీరి శిలావిగ్రహం రాజమండ్రిలో కోటిపల్లి బస్ స్టాండు ఎదురుగా ఉంది,రెయిల్ రోడ్డు బ్రిడ్జ్ కి వెళ్ళేదారి పక్క. ఇదివరలో అక్కడొక పార్క్ ఉండేది, దానిలో కుర్చీలో కూచుని ఉన్న శ్రీకందుకూరి వీరేశలింగం గారి శిలావిగ్రహం ఉండేది. ఇప్పుడు వారి శిలావిగ్రహాన్నీ శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారి శిలావిగ్రహాన్నీ వేరు చేస్తూ రోడ్డు వేశారు.

శంఖ పుష్పం

**44.అందానికి, ఆరోగ్యానికి రక్షా కలబందా!**

**“ఇదేంటో?” “అలోవేరా కదండీ” అంటారా. “నా బొంద దీన్ని కలబంద అంటాం, మీరేమో ఆలొవెరా” అంటారు. ఇది ఇంట్లో ఉంటే అదృష్టం అంటారు. ఈ మధ్య షాపులలో కూడా దీన్ని వేలాడ తీస్తున్నారు. ఇది ఇంట్లో ఉండటం అదృష్టమేనా అంటే అవుననే చెప్పాలి. అదెలా…**



కలబంద Courtesy Google

**మీరు ముద్దుగుమ్మలా? బొద్దు గుమ్మలా? ఎవరైనా ఫర్వాలేదు. మీకోసమే ఇది, పిల్లల దగ్గరనుంచి పెద్దలదాకా, ముసలి ముతక దాకా అందరికి ఉపయోగమే.. ముందు కలబంద**

**గురించి తెలుసుకుందాం. ఇది చాలా మొండి జాతి మొక్క, నాలా కొద్దిపాటి నీటితో లేదా నీరు లేకపోయినా బతికేస్తుంది. ఇంట్లో పెంచుకోడం ఎలా అంటే చిన్న మొక్కలు దొరుకుతాయి పట్నాలలో కూడా, కొంచం ప్రయత్నించండి. వీటిని తెచ్చి పాత చిల్లుపడిపోయిన, పనికిరాని ప్లాస్టిక్ బకెట్ అయితే మంచిది. అందులో మట్టి పోసి ఈ మొక్క నాటండి. రెండు మొక్కలు నాటండి రెండు పాత బకెట్లలో, అప్పుడపుడు కొద్దిగా నీళ్ళుపోయండి, బాల్కనీలో పాడెయ్యండి. అంతే చాలు, ఇది చాలా అల్పసంతోషి, మీరేం పెట్టకపోయినా, మీకు మాత్రం అందం, ఆరోగ్యం**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sarma+Kalakshepam+Kaburlu+Jeevita+Samaram+Toli+Rojulu**

* * *